# కోనసీమ జిల్లా అంబెడ్కర్ పుట్టినిల్లు... రాజరత్న ప్రకాష్ అంబెడ్కర్



అమలాపురం, నవంబరు26,(ప్రభాతవార్త : కోనసీమ జిల్లా బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టినిల్లని అంబేద్కర్ మనుమడు రాజరత్న ప్రకాష్ అంబేద్కర్ అన్నారు. దేశంలో అంబేద్కరని అభిమానించే అత్యధిక జనాభా కోనసీమలో ఉన్నారని ప్రాణాంకన్నా మిన్నగా అంబేద్కర్ ని అభిమానించే గొప్ప మనసు కోనసీమ ప్రజాలదని రాజరత్న అంబేద్కర్ కొనియాడారు. 73వరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎర్ర వంతెన సమీపంలో శనివారం జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవం, మాలలు సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని లక్షకు పైగా మాలలు హాజరై ఘనంగా నిర్వ హించుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. భారత దేశానికి దిక్సూచి రాజ్యాంగ మన్నారు. ఈ ఆత్మీయ కలియిక ద్వారా మీ సత్తా చాటారని మంత్రి కొనియాడారు. అంబెద్కర్ కోనసీమ జిల్లా గాచేసిన సిఎం జగన్ కి కృతజ్ఞతలని ,అందరి స్వప్నం నిజం చేశారన్నారు. ఇది ఎవరికీ వ్యతిరేకంగాహా పెట్టినది కాదని, ప్రతీ ఏటా ఇలా జరుపుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతమన్నారు. ఎంపీ చింతా అనూరాధ మాట్లాడుతూ మాలలు అంతా సమైక్యంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం , లక్షలాదిగా తరలి వచ్చి సమైక్యత చాటారన్నారు. ఇది ఎంతో అరుదైన దని ప్రతీ ఏటా ఇలా జరుపుకోవాలని అన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఇది మాలల ఐక్యతకు నిదర్శనమని ,ఇదే స్ఫూర్తితోహా వుండాలని, విగ్ర వీగినవారికిదో హెచ్చరిక అన్నారు. అందరితో కలిసి, పార్టీ లకు అతీతంగా కలవడం ఇది మొదటి సారి అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది తరలివచ్చారు. మాజీ ఎంపీ జీవి హర్షకుమార్, పండుల రవీంధ్ర బాబుఎంఎల్ఏ లు కొండేటి చిట్టిబాబు, రాపాక వరప్రసాద్, పొన్నాడ సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లు గొల్లపల్లి సూర్యారావు, చిల్లా జగదీశ్వరి, అయితా బత్తుల ఆనందరావు. పాముల రాజేశ్వరిదేవి, చెల్లి వివేకానంద, హితకారిణి ట్రస్ట్ చైర్మన్ కాశీ బాలముని కుమారి,నాయకులు డిబి లోక్ ,జంగా బాబూరావు, గెడ్డం సురేషబాబు, నక్కా చంద్ర శేఖర్,ఇసుకపట్ల రఘుబాబు, డిఎంఆర్ శేఖర్, గంటి హరీష్,ఎం ఏ కె భీమారావు ,పోతుల సుభాష్ చంద్ర బోస్, చెల్లి అశోక్ ,కాశీ రామ కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి , టిడిపి నాయకుడు మెట్ల రమణ బాబు, మెల్లమ్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు





తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# రాజ్యాంగ స్ఫూర్తి అంటే వెన్నుపోటుతో పీఠం ఎక్కడమేన...?

## - చంద్రబాబు పై మాజీ మంత్రి ఎంఎల్ఏ కురసాల ఫైర్

కాకినాడ రూరల్, నవంబర్ 26,(ప్రభాతవార్త) : వెన్నుపోటు పొడిచైనా అధికారం దక్కించుకోవడమే చంద్రబాబుకు తెలుసనీ,రాజ్యాంగ స్ఫూర్తి అంటే వెన్నుపోటుతో పీఠం ఎక్కడమేనా అని మాజీ మంత్రి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై ఫైర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణ పేరుతో చంద్రబాబు విడుదల చేసిన లేఖపై కురసాల తన క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు లేఖలు చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని, రాజ్యాంగ స్ఫూర్తి గురించి పెద్ద లేఖ రాసిన చంద్రబాబుకు అధికారంలో లేనప్పుడు మాత్రమే రాజ్యాంగం, ప్రజల హక్కులు, బాధ్యతలు గుర్తుకువస్తాయని, అధికారంలో ఉన్నప్పుడు ఆయన స్వప్రయోజనాలు, సొంతవారి ప్రయోజనాలే గుర్తుంటాయని అన్నారు. ఈ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని సీఎం జగన్ పరిరక్షిస్తున్నారా.. లేకపోతే టీడీపీ హయాంలో పరిరక్షించారా.. అనే విషయంపై చర్చకు వచ్చేందుకు చంద్రబాబుకు దమ్ముందా అని ప్రశ్నించారు. మహనీయుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనందరికీ గౌరవం, ప్రేమ, భక్తి. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా మహానుభావుడు అంబేద్కర్ను స్మరించుకున్నామని, రాజ్యాంగ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందిస్తామని విధిగా భావించాం. కానీ కొంతమంది తమ రాజకీయ అవసరాల కోసం దేన్నీ విడిచిపెట్టకుండా ప్రతిదాన్ని రాజకీయ కోణంలో చూస్తూ ప్రతీ అంశాన్ని రాజకీయానికి ఉపయోగించుకునేవారిలో ముందున్న మొట్టమొదటి వ్యక్తి చంద్రబాబు అని, ఆనాడు దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో పరిపాలన కొనసాగించారు. తండ్రి అడుగు జాడల్లో సీఎం వైయస్ జగన్ నడుస్తున్నారనీ,. రాజ్యాంగ పరిరక్షణ కోసం మాట్లాడుతున్న చంద్రబాబు ఆయన హయాంలో ఎలాంటి కార్యక్రమాలు చేశారో చెబుతాం. చర్చకు వస్తారా అని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలను అలవోకగా, దుర్మార్గంగా సొంత ఎల్లో మీడియాతో ప్రచారం చేసి లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టుగా ప్రజల్లోకి తీసుకెళ్లేడమే చంద్రబాబు పని అని



నిప్పులు చెరిగారు వైయస్ఆర్ సీపీలో గెలిచిన 23మంది ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనుగోలు చేసి, వారిలో 4గురికి మంత్రి పదవులు ఇవ్వడం ఏ రాజ్యాంగ స్ఫూర్తి..అనీ, ఓటుకు కోట్ల కేసు అందరికీ గుర్తుంది. డబ్బులిచ్చి ఓట్లు కొనుగోలు చేయాలని ప్రయత్నించడం ఏ రాజ్యాంగ స్ఫూర్తి..? అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేసి, ఏ విధంగా 4700 ఎకరాలను ఓత్ ఆఫ్ సీక్రెసీని బ్రేక్ చేసి సంపాదించుకున్నారో ప్రజలందరికీ తెలుసు, సీఐడీతో పాటు మంత్రివర్గ ఉపసంఘం కూడా తేల్చిందిగా దీన్ని రాజ్యాంగ స్ఫూర్తా అంటారా..? దళితులుగా ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అని మాట్లాడటం రాజ్యాంగ స్ఫూర్తాన దేశానికి బాబు ఇచ్చే సందేశమా..? బీసీల ఆత్మగౌరవాన్ని కించపరించేలా చంద్రబాబు అనేక సార్లు అనేక వ్యాఖ్యలు చేశాడు అది రాజ్యాంగ స్ఫూర్తా..? విద్యుత్ చార్జీలను తగ్గించాలని రోడ్డు ఎక్కిన రైతులపై కాల్పులు జరిపించి చంపించేయడం ఏ రాజ్యాంగ స్ఫూర్తి. బషీర్‌బాగ్‌లో గుర్రాలతో తొక్కించడం ఏ రాజ్యాంగ స్ఫూర్తి..? జీతాలు పెంచండని న్యాయంగా అడిగిన అంగన్‌వాడీల నుంచి ఎన్జీవోల వరకు లాఠీచార్జ్ చేయించి హింసించడం ఏ రాజ్యాంగ స్ఫూర్తి అని చంద్రబాబు పై పలు ప్రశ్నలు సంధించారు.

# అసభ్యకర నృత్యాలు చేసిన విద్యార్థులపై యాజమాన్యం చర్యలు

గండేపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త): సుబ్బి పెళ్ళి ఎంకి చావుకి వచ్చింది అన్న చందంగా.. సామాజిక మాధ్యమాల్లో వీడియోలు చూసి వాటికి పోటీగా వీడియోలు పోస్ట్ చెయ్యాలని విద్యార్థులు తోటి స్నేహితులతో కలిసి తరగతిలో గుట్టు చప్పుడు కాకుండా వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పోస్ట్ చెయ్యడంతో వారు ఊహించిన లైక్ లు కన్నా యాజమాన్యం తీసుకున్న చర్యలకు కుటుంబ సభ్యులతో సహా షేక్ అయిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో తరగతి గదిలో అసభ్యకర నృత్యాలు చేసిన 8 మంది విద్యార్థులను యాజమాన్యం సస్పెండ్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు ఉపాధ్యాయులు లేని సమయంలో తరగతి గది తలుపులు వేసుకుని చేసిన డాన్స్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో విషయం తెలుసుకున్న యాజమాన్యం హుటాహుటిన దీనిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పోలీసులకు సమాచారం అందించారు. వివిధ కళాశాలల విద్యార్ధిని విద్యార్థులు చేసిన వీడియోలు ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్,ఫేస్ బుక్, రీల్స్ వంటి సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పెట్టడంతో వాటికి పోటీగా తాము (ఆదిత్య విద్యార్థులు) తరగతి గదిలో నృత్యాలు చేసిన వీడియోలు పోస్ట్ చేశామే తప్ప వేరే ఉద్దేశం ఏమీ లేదని విద్యార్థులు యాజమాన్యానికి చెప్పినట్లు సమాచారం. దీంతో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అసభ్యకర నృత్యం చేసిన ఎనిమిది మంది విద్యార్థులను వారం



రోజుల పాటు తరగతులకు అనుమతించ కుండా యాజమాన్యం సస్పెండ్ చేశారు. అనంతరం తరగతులకు అనుమతించారు. తొమ్మిది రోజుల తరువాత ఈ సంఘటన వెలుగులోకి రావడంతో ప్రముఖ టీవీ ఛానల్ లో వీడియోలు వైరల్ చేశారు. దీనిపై కళాశాల యాజమాన్యం ను వివరణ కోరగా తరగతి గదిలో ఓ పాటకు అసభ్యకర స్టెప్పులతో డాన్స్ చేశారని, బయట జరిగితే తాము పట్టించుకునే వాళ్లం కాదని, క్లాస్ రూమ్ లో ఇలా చేయడంతో ఒక వారం పాటు సస్పెండ్ చేశామని, తిరిగి తరగతులకు అనుమతించడం జరిగిందని తెలిపారు.

# గృహ నిర్మాణ ప్రగతి పర్యవేక్షించేందుకు హౌసింగ్ డే

కాకినాడ సిటీ, నవంబర్ 26,(ప్రభాతవార్త) : నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో చేపట్టిన గృహ నిర్మాణాల్లో వేగం పెంచేందుకు శనివారం వివిధ శాఖల అధికారులు హౌసింగ్ డేనిర్వహించారు. కాకినాడ సిటీ నియోజకవర్గ గృహ నిర్మాణ లబ్ధిదారుల కోసం స్థలాలు కేటాయించిన కొమరగిరి లేఔట్ ను నగరపాలక సంస్థ కమిషనర్ కే.రమేష్, ఏ డి సి సి హెచ్ నాగ నరసింహారావు, వివిధ శాఖల అధికారులు సందర్శించారు. అక్కడ ఇళ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. నగరపాలక సంస్థ, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ద్వారా లేఔట్ లో కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. గృహనిర్మాణాలు మరింత వేగవంతం చేసేందుకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై ఆయా శాఖల అధికారులతో కమిషనర్ సమీక్షించారు. వర్షాలు తగ్గినందున ఇప్పుడు గృహ నిర్మాణాలకు అనువైన సమయమని, ఏమైనా అవరోధాలు ఉంటే వాటన్నింటినీ అధిగమించి ఇళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఏమైనా సమస్యలు గానీ, సూచనలు



గాని ఉంటే వాటిని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కమిషనర్ చెప్పారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో చేపట్టే నిర్మాణాలకు ప్రభుత్వ అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, ఈ అంశంపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం ఎమ్మెల్యే పర్వత



శంఖవరం, నవంబర్ 26 ప్రభాతవార్త : యాంత్రిక జీవనంలో శరీరానికి వ్యాయామం వంటి క్రీడలను ఆడటం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే పర్వత స్వగ్రామం శంఖవరం గ్రామంలో శనివారం జగనన్న క్రీడా సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గస్థాయిలో నిర్వహించే ఆటల పోటీలకు యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ క్రీడలను ప్రోత్సహించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని, నేటి యువత చదువు ఆటలు రెండూ అలవర్చుకోవాలని సూచించారు. శరీరానికి ఎటువంటి వ్యాయామం అందకపోవడం వల్ల ఎంతోమంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, రోగాలు పోవాలంటే శరీరానికి శ్రమ కలిగించాలని, ఆ శ్రమ క్రీడలతోనే సాధ్యమని ఎమ్మెల్యే పర్వత అన్నారు క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందాన్ని కూడా పొందవచ్చని అని పేర్కొన్నారు. సుమారు 600 మందికి ఎమ్మెల్యే పర్వత సహకారంతో భోజనాలు, సదుపాయాలు కల్పించారు. అనంతరం క్రీడాకారులు వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌతు నాగు, గాబు కృష్ణ, మండల అభివృద్ధి అధికారి జె రాంబాబు, ఎంఈఓ ఎస్ వి రమణ, కుర్రే వెంకటేశ్వరరావు, పంచాయతీ అధికారి శ్రీనివాసరావు చొప్ప రాంబాబు ఏసుబాబు, దడాల బాబ్జి అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# కంచె చేను మేస్తే అడిగిన విలేకరుల పై ఫైర్ ఐన ఇరిగేషన్ సిబ్బంది

బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్26.పచ్చని చెట్లను అమ్మేసుకోవడం ఇదేంటి అని ప్రశించిన పాత్రికేయులపై మీ అనుమతి మాకు అవసరం లేదని చెప్పడం చూస్తుంటే ఇరిగేషన్ సిబ్బంది ఎంత బరితెగించారో అర్థం అవుతుంది. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం తొస్సిపూడి ఇరిగేషన్ సిబ్బంది అక్రమార్జనకు అలవాటుపడి నీటిపారుదలశాఖకు చెందిన పచ్చని మహావృక్షాలను నేల కూల్చి అమ్మేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఆ ఆరోపణలు నిజం చేస్తూ శనివారం కొందరు వ్యక్తులు బిక్కవోలు మండలం. కొంకుదురు, కె సావారం గ్రామాల మధ్య కాకినాడ కాలువ గట్టు పై ఉన్న మహావృక్షాన్ని కూల్చివేసి ముక్కలు చేసి ట్రాక్టర్ పై తరలిస్తున్నారు. విషయాన్ని స్థానికులు పాత్రికేయులకు చేరవేయడంతో అక్కడకి వెళ్లి అరా తీయగా నీటిపారుదలశాఖ సిబ్బంది ఆదేశాల మేరకే చెట్లను తరలిస్తున్నామని వారు తెలిపారు. అనుమతులు ఉన్నాయా అని ఇరిగేషన్ అధికారిని వివరణ అడుగగా మీ అనుమతులు తీసుకోవాలా అంటు హేళనగా మాట్లాడారు. చెట్టు కాలువలోకి ఒరిగిపోతుందని అందుకే తరలించుకుపోవల్సిందిగా చెప్పమని ఆయన అన్నారు. తోస్సిపూడి ఇరిగేషన్ ఏ ఇ సుబ్రహ్మణ్యంను వివరణ కోరగా అది నిద్రగన్నేరు చెట్టు అని పెద్ద విలువ ఏమి ఉండదని అందుకనే ఉచితంగా తీసుకుపోమ్మని సిబ్బంది చెప్పారని కవర్ చేసి ప్రస్తుతం చెట్టును నరికిన వారికి డబ్బులు చెల్లించి చెట్టు దుంగలను భద్రపరుస్తామని ఏ ఇ తెలిపారు. చెట్టు విలువ ముఖ్యం కాదని ,దానిని నరికి వేయడానికి అధికారులు ఎటువంటి నియమాలు పాటించారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీదేవీ గౌరీశంకర్లరథోత్సవం



కోరుకొండ నవంబర్ 26(ప్రభాత వార్త) కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో శ్రీ దేవీ గౌరీ శంకరుల రథో త్సవ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజానగరం నియోజవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి మేడా గురుదత్త ప్రసాద్ , మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, తూర్పుగోదావరి ఉమ్మడిజిల్లాల నాసేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి,లు రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని గౌరీ శంకరులకు పూజలు నిర్వహించిఆశీస్సులు పొందారు.రాజానగరం నియోజవర్గం ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకి ఘన స్వాగతం పలికి న రామాలయం కమిటీ దేవీ ఆలయ కమిటీ, జక్కంపూడి రాజా ను ఆలయ కమిటీ పెద్దలు సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కళాకారులకు పుట్టినిల్లుగా శ్రీరంగపట్నం గ్రామంలో ప్రతినిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామం విరాజిల్లుతుందని, అన్నారు. అలాగే గడచిన మూడున్నర సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం నుండి గ్రామంలో గల మౌలిక సదుపాయాల నిమిత్తం సుమారు 6 కోట్ల రూపాయల వరకు నిధులు ఖర్చు చేయడం జరిగిందని, అలాగే ఎప్పుడు ముంపుకు గురయ్యే బురద కాలువ గట్టు రివిట్ మెంట్ కి సుమారు నాలుగు నుండి ఐదు కోట్ల రూపాయలు మంజూరు కి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దాల పెద్దఅమ్మాజీ రమణ, జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ నక్కా రాంబాబు, సీనియర్ నాయకులు వుల్లి బుజ్జి బాబు, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ బుద్ధా శ్రీను, ఎంపీటీసీ సభ్యులు తనకాల నూకరాజు,దాడి రాంబాబు, కోరుకొండ సొసైటీ చైర్మన్ మారిశెట్టి తేజనాయుడు, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ దాడి శివాజీ, కోటి సర్పంచ్ వెంటపాటి దుర్గారావు, వైసీపీ మండల కన్వీనర్ అడపాకనకరాజు, ఎంపీటీసీ కొయిడాల నానాజీ, ఆలయ కమిటీ అధ్యక్షులు రాపేటి కోదండరాం,దాడి వీరబాబు,తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు,ఆలయ కమిటీ పెద్దలు తదితరు భక్తులు పాల్గొన్నారు.

# జల జీవన్ మిషన్ నిధులతో ఇంటింటికీ మంచినీరు



మామిడికుదురు. నవంబర్26 ప్ర జల జీవన్ మిషన్ నిధులతో ఇంటింటికీ మంచినీరు. మామిడికుదురు. నవంబర్26 ప్రభాతవార్త. మామిడికుదురు మండలం లోని ఆదుర్రు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతీ ఇంటికి నీరు అందించే కార్యక్రమంలో భాగంగా పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్ వేయు పనులకు శనివారం భూమిపూజ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులు రెండు కోట్ల 40లక్షల రూపాయలతో ఈపనులు చేపట్టినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్.చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య కుమార్, సర్పంచ్ బళ్ల శ్రీనివాస్, నాయకులు తులా గోపాలకృష్ణ,జక్కంపూడి వాసు,కుసుమ శ్రీధర్,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



మామిడికుదురు. నవంబర్26 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మామిడికుదురు మండల పరిధిలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా స్థానిక బస్ షెల్టర్ వద్ద ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అన్ని రాజకీయ పార్టీలతో పాటు ఉద్యోగులు,ఎస్.సి,బి.సి.మైనార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారతదేశంలో రాజ్యాంగం అమలు పరచి 72 సంవత్సరాలు పూర్తి అయ్యిందని,మన దేశంలో ఉన్నటువంటి రాజ్యాంగం ఏ ఇతర దేశాలలో లేదని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున మాజీ జెడ్పీ చైర్మన్ నామన రాంబాబు, సూదా బాబ్జీ, మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు, ఈలి శ్రీనివాస్, వాసంశెట్టి శంకర్రావు, వర్ధినేని బాబ్జీ, ఇంటి గణపతి, కాంగ్రెస్ పార్టీ తరపున గెడ్డం వెంకటేశ్వరరావు,అప్పన శ్రీరామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు అడబాల తాతకాపు, పోతు కాశి,ఎస్.సి.సెల్ నాయకుడు బొంతు మణిరాజ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# గోకవరంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



గోకవరం నవంబర్ 26 ప్రభాత. వార్త : గోకవరం స్థానిక అంబేద్కర్ పేటలో గునిపే భరత్ చైతన్య యూత్ దళిత నాయకులు అద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పూలతో పూలాభిషేకం చేశారు అనంతరం గునిపే భరత్ మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన భారత రాజ్యాంగం ఆమోదంపొంది నేటికి71సంవత్సరములు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సభలో ప్రవేశపట్టగా 1949 నవంబర్ 26న చట్టసభలో ఆమోదం పొందింది రాజ్యాంగం దినోత్సవం1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది భారత రాజ్యాంగ దినోత్సవం 2015 లో మొదలైంది దీనిని దళితుల ప్రతి ఒక్కరు జరుపుకోవాలని భరత్ మీడియం తెలిపారు చైతన్య యూత్ దళిత నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా మాలల ఆత్మీయ సమ్మేళం



అయినవిల్లి, నవంబర్ 26( ప్రభాత వార్త ) : 73వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడ్డ తొలిసారిగా మాలల ఆత్మీయ సమ్మేళనం కలయిక కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. అమలాపురం రూరల్ మండలం కామనగరువులో ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ సమ్మేళనానికి అయినవిల్లి మండలం నుంచి వేల సంఖ్యలో దళితులు తరలి వెళ్ళారు. ముందుగా ఆయా గ్రామాలలో అంబెద్కర్ విగ్రహాల వద్ద నివాళి అర్పించిన దళితులు మండల క్షేంద్రమైన ముక్తేశ్వరం కూడలికి అధిక సంఖ్యలో హాజరయి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జోహార్ బాబా సాహెబ్ అంబేద్కర్,కొనసాగిస్తాం అంబేద్కర్ ఆశయాలను అంటూ దళితులు చేసిన నినాదాలతో కూడలి దద్దరిల్లిపోయింది.జెండాల కారణంగా కూడలి నీలిమయంగా మారిపోయింది. ఈనేపథ్యంలో న్యాయవాది బడుగు భాస్కర్ జోగేష్ రాజ్యాంగ పీఠికను చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరుపెట్టటంతో సహకరించిన ఎస్సీయేతర సామాజిక వర్గాలవారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ముక్తేశ్వరం రహదారిలో ప్రదర్శన నిర్వహించగా మాలమహానాడు మండలశాఖ అద్యక్షుడు గిడ్ల వెంకటేశ్వరరావు జెండా ఊపి మోటార్ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు.అనంతరం వారంతా అమలాపురం తరలివెళ్ళారు.మార్గమధ్యలో విలస వెల్లేసరికి అపసృతి జరిగింది. మోటార్ సైకిల్ పై ర్యాలీగా వెల్లుతున్న యువకుని వాహనం అదుపుతప్పి కింద పడటంతో ఆయువకుడికి కాలు విరిగిపోయింది.మెరుగైన వైద్యం కోసం అమలాపురం అసుపత్రికి తరలించారు శ్రీను,పాము సత్యనారాయణ, గుర్రాల చిట్టిబాబు, జిత్తుకు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అనపర్తి నవంబర్ 26 ప్రభాతవార్త : శనివారం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వైకాపా శ్రేణులు ఘన నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) పార్టీ శ్రేణులతో భారత సంవిధాన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత జాతిపిత కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని, సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపించిన ఆదర్శనీయనేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ (బుజ్జి), రాష్ట్ర బట్ట రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, మండల పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు విజయ కుమారి, పంచాయతీ వార్డు సభ్యులు సత్తి శ్రీనివాస్ రెడ్డి, సుజాత, కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు భీమేష్, మండల పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ తేతల వెంకటరెడ్డి, తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డ్ కమిటీ సభ్యుడు షేక్ ఇబ్రహీం, హాస్పిటల్ కమిటీ సభ్యుడు %ఖ%. బాల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిరస్మరనీయుడు : మాజీమంత్రి గొల్లపల్లి



సఖినేటిపల్లి నవంబర్ 26, ప్రభాత వార్త : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లా సఖినేటిపల్లి మూడు తూముల కూడలి వద్ద నుండి సమత కళ్యాణ మండపం వరకు ర్యాలీగా నడుస్తూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాలకు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి అంబెద్కర్ చిరస్మరణీయుడు అన్నారు. అనంతరం సమతా కళ్యాణమండపం లో రాష్ట్ర యస్ సి సెల్ అద్యక్షులు గెడ్డం సింహ అద్యక్షతన జరిగిన రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 29 వ తేదీన భారత పార్లమెంట్ లో ఆమోదం పొందిన రోజు అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం అంటే ప్రతీ భారతీయుడు స్వాతంత్ర్య భారతీయుడు గా ఆవిష్కరింపబడిన రోజు అన్నారు. భారత దేశం లో ప్రజలు ప్రజాస్వామ్య యుతంగా జీవిస్తున్నారంటే డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణం అన్నారు. రాజ్యాంగాన్ని వ్రాయడానికి ఆరోగ్యం సహకరించకపోయినా పట్టుదలతో వ్రాసి దేశంలో నాయకులందరితోను మెప్పు పొందిన గొప్ప నాయకుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటని, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం అని, రాజ్యాంగం అంటే భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను తెలియజేసిందని, పౌరులకు, భారత రాజకీయ వ్యవస్థకు సంబంధించి ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వాటిని రాజ్యాంగం ద్వారా ప్రజలకు అందజేసిన అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని, ఆయన దళిత కులం లో జన్మించడం ఎవత్తు దళిత జాతి గర్వించదగ్గ విషయం అన్నారు. అటువంటి గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని మాజీమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో చెల్లింగి సత్యనారాయణ, తాడి సువర్ణరాజు, ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, ఎంపీపీ కేతా శ్రీనివాస్, చాగంటి స్వామి, గొణిపాటి రాజు, పిండి సత్యనారాయణ, పోతురాజు కృష్ణ, వైస్ ఎంపీపీ పొలమూరి శ్యాంబాబు, పెచ్చేట్టి కృష్ణ, దీపాటి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం..



అంబాజీపేట, నవంబర్ 26, ప్రభాతవార్త : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవంను అంబాజీపేట మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట బస్సు స్టేషన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సాధన సమితి కన్వీనర్ నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. అక్కడ నుండి ఊరేగింపుగా స్థానిక నాలుగు రోడ్ల సెంటర్కు చేరుకొని భారీగా బాణా సంచాను కాల్చారు. అనంతరం అమలాపురంలో జరిగే మాల ల ఆత్మీయ సమావేశానికి మోటార్ బైక్ లపై పెద్ద ఎత్తున యువత వెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, నాయకులు నాగవరపు నాగరాజు, పులిదిండి వీర వెంకట సత్యనారాయణ, నాగాబత్తుల వెంకటపతి, నాగాబత్తుల నరసింహమూర్తి, వెన్నపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, సొసైటీ అధ్యక్షులు కొర్లపాటి కోట బాబు, ఉందుర్తి నాగబాబు, నక్కా భాస్కరరావు, ములపర్తి మోహన్రావు, అప్పన శ్రీనులు పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీర హనుమంతరావు, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నందిక వెంకటేశ్వరరావు, పెట్టా వెంకట్రావు, సభ్యులు మద్దెల వెంకటేశ్వరరావు, బూల చిరంజీవి, నక్కా సుధాకర్ బాబు, గుర్రం మహేశ్వరరావు, తిరుగుళ్ళ రామకుమారిలు పాల్గొన్నారు. అనంతరం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి, బహుమతులు అందజేశారు.

# రాజ్యాంగ ఆమోద దినోత్సవంగా..

## - ఘనంగా 74వ రాజ్యాంగ ఆమోద దినోత్సవం



రావులపాలెం, నవంబరు 26 (ప్రభాతవార్త) : రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నదే డా. బిఆర్ అంబేద్కర్ ప్రధానాశయమని డా. బి.ఆర్ అంబేద్కర్ ముని మనువడు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు రాజా రత్న అశోక్ అంబేద్కర్ పేర్కొన్నారు. 74వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం రావులపాలెం ఇందిరా కాలనీ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. చిక్కాల సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజారత్న అశోక్ అంబేద్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సనంగా నవంబర్ 26వ తేదీని సమాజంలో అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనాలను పెంచి పోషించిన మను ధర్మ శాస్త్రం అంతమొందిన దినంగా కూడా జరుపుకోవాలని అన్నారు. అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నతవిలువలు కలిగిందంటూ మన్ననలు పొందిందని అన్నారు. నాడు మనుధర్మ శాస్త్రం వలన ఎంతో అస్పృశ్యత, అవమానాలు చవిచూసిన ఆయన నా ప్రజలు అస్పృశ్యులుగా మిగిలిపోకూడదని, తన జీవితాన్నే త్యాగం చేసి రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు, నేడు అగ్రవర్ణాలకు ఏమాత్రం తీసిపోకుండా జీవించగల్గుతున్నమంటే డా. బాబా సాహెబ్ మనకు కల్పించిన హక్కులేనని గుర్తుచేశారు. యువత విద్యపై దృష్టి సారించాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా మనందరిపై ఉందని సూచించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతో ముందుచూపుతో రాజ్యాంగాన్ని రచించారని, ఇంత పెద్ద ప్రజాస్వామ్యంలో దేశం నేడు ఇంత సుభిక్షంగా ఉందంటే కారణం ఆ మహానుభావుని కృషి ఫలితమే నన్నారు, రాజ్యాంగంలో ఎక్కడా లోపాలు లేవనింకేవలం పాలకుల స్వార్థం కోసమే లేనిపోని ప్రలోభాలు సృష్టిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు, లోపం పాలకుల్లో తప్ప రాజ్యాంగంలో లేదని స్పష్టం చేశారు. అలాంటి మహనీయుని ఆశయ సాధనలో మనందరం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఓఎన్జీసి ఈడి డి ఎమ్ ఆర్ శేఖర్, సబ్బితి విష్ణు మూర్తి, డా. ఆర్ ప్రేమనందరాయ్, టీటీడీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కొనాల అంబేద్కర్, జక్కల అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు



అమలాపురం, నవంబరు26,ప్రభాతవార్త :సర్ సి వి రామన్ స్కూల్ కు చెందిన సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా తాతయ్యలు అమ్మమ్మ,నానమ్మ లు ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆర్.వేణుగోపాల్ ,ప్రిన్సిపాల్ గౌసియా,ఆర్ సత్య కుమార్, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తాతయ్య లు , అమ్మమ్మల పాదాలను కడిగి వారి దీవెనలు అందుకున్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ

యానాం నవంబర్ 26, ప్రభాత వార్త: యానం నియోజకవర్గం యానాంలో భారత రాజ్యాంగ దినోత్సవంను స్థానిక ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా పాత బస్టాండ్ లో అంబేద్కర్ కాంశ్య విగ్రహానికి సంఘం అధ్యక్షుడు పండు సిద్దార్థ్ కుమార్ తదితర సంఘం ప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులు,పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ప్రతినిధులు నాయకులు, యువకులు, మహిళలు అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ప్రవేశికను అందరూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం స్థానిక సర్కిల్ ద యానాం హాల్ నందు సభ నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన పండు సిద్దార్థ్ కుమార్, విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు తదితర నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ రచనలో అంబేద్కర్ చేసిన కృషిని, అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో హక్కులు కల్పంచడంలో ఆయన చూపిన నిబద్ధతను కొనియాడారు. భిన్న మతాలు, సంస్కృతులు గల దేశానికి సమున్నతమైన, అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు సైతం కొనియాడుతున్నాయని అది మన



దేశానికి గర్వకారణం అని పేర్కొన్నారు.రాజ్యాంగమే దేశాన్ని ఐక్యతగా ఉంచుతున్నారు. ముందు గా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అధ్యక్షులు పండు సిద్దార్థ కుమార్ పూలమాలవేసి నివాళి అర్పించారు. సూర్య ప్రకాష్, సబ్బతి లోకేశ్వరరావు, మద్దాల కృపావతి, సాపే భైరవ స్వామి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కె. విజయకుమార్, కనకాల రాజు, నల్లా నాగరాజు,బొంతు రాజేష్ , పెట్టా హరిబాబు, కర్నేది హరి సత్యనారాయణ, మెల్లం నూకాంబరం, మెల్లం శ్రీనివాసరావు సబ్బతి శ్రీనివాసరావు, గ్రామాల నాయకులు, మహిళ సంఘాల నేతలు నల్లా సరోజిని, గాయత్రి, లంక లక్ష్మీ, దుగుదుర్తి అనిత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎంపిపి

సీతానగరం నవంబర్ 26 ప్రభాతవార్త : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ ఎంపిక ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగినట్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు చైతన్య తెలిపారు. నిబంధనల ప్రకారం ఆరుగురు సభ్యుల కమిటీని నియామకం జరిగిందని కమిటీ చైర్మన్ గా ఎంపిపి గుర్రాల జ్యోస్న, కన్వీనర్ గా వైద్యాధికారి డాక్టర్ చైతన్య, మెంబర్లుగా ఎంపీడీఓ రమేష్, తాసీల్దార్ సూర్యనారాయణ రాజు, స్థానిక సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, మహిళా మెంబెర్ గా చీపురుపల్లి సర్పంచ్ అనురాధ నియామకం జరిగిందని అన్నారు. ఈరోజు జరిగిన సమావేశంలో బొబ్బిలంక గ్రామంలో ఆసుపత్రి మంజూరు



చేసినందుకు, ప్రస్తుత ఆసుపత్రి భవనం రిపేర్లుకు నిధులు మంజూరు చేసినందుకు శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు చేసినట్లు వైద్యాధికారి చైతన్య తెలిపారు.అనంతరం ఎంపిపిని ఆసుపత్రి సిబ్బంది సన్మానించారు.

# ఐజికెఓలో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ మహతి

సీతానగరం నవంబర్ 26 ప్రభాతవార్త :అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రతిభాపరీక్ష అయిన ఇంటర్ నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్ పరీక్షల్లో కాటవరం శ్రీ మహతీ విద్యార్థులు 35మంది గోల్డ్ మెడల్ సాధించారని కరస్పాండెంట్ ఏ శ్రీనివాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీ కి చెందిన సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన "ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్ ప్రతిభా పరీక్షలో శ్రీ మహతి స్కూల్ విద్యార్థులు 1వ తరగతి నుండి 10వతరగతి వరకూ మొత్తం జోనల్ గోల్డ్ మెడల్స్ - 35 మరియు 15మంది విద్యార్థులు నగదు బహుమతి సాధించారని ఐఐటీ అకడమిక్ డైరెక్టర్ ఏ రాం ప్రసాద్



తెలియచేసారు. స్కూల్ విద్యార్థులను యాజమాన్యం సిబ్బంది అభినందనలు తెలిపారు.

# తెలుగు మహిళ మాటామంతి

అమలాపురం, నవంబరు26,ప్రభాతవార్త : అమలాపురం పట్టణం 17 వ వార్డులో తెలుగు మహిళా మాటామంతి కార్యక్రమంలో మహిళలు పభుత్వం పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసారు. ఉచిత రేషన్ కొంత మందికి మాత్రమే ఇస్తున్నారని, తమ వార్డులో అంగన్ వాడీ స్కూల్ కి సరియైన భవనం లేదని,చీమలు ,పాములు వస్తున్నాయని పిల్లలను పంపించడానికి భయపడుతున్నామని స్థానికులు వాపోయారు.డ్వాక్రాగ్రూపుల అభయహస్తం డబ్బులు ప్రభుత్వం కాజేసిందని,విద్యాదీవెన సకాలంలో అందక కాలేజీల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారుజిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి మాట్లాడుతూ గంజాయి,మత్తు పదార్థాలు రాష్ట్రం లో విచ్చలవిడిగా అమ్మబడుతున్నాయని,యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి మత్తులో తేలియాడుతున్నారని అనేక అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని దీనిపై చర్యలు



తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అధికారి జయవెంకటలక్ష్మి,రాష్ట్ర మహిళా మీడియా కో ఆర్డినేటర్ మాకిరెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు గెల్లా మీనాకుమారి, అమలాపురం రూరల్ మహిళా అధ్యక్షురాలు యనమదల లక్ష్మి,గెద్దాడ సత్యవాణి,బోడా సీత ,అప్పారి సుశీల వార్డు మహిళలుపాల్గొన్నారు.

# రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు జరుపుకునే హక్కు లేదు

పి గన్నవరం నవంబర్ 26 ( ప్రభాతవార్త)సీఎం జగన్ కు రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను జరుపుకునే హక్కు లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు అన్నారు. ఆయన పి.గన్నవరం మండలం లంకల గన్నవరం లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ ప్రజాస్వామ్య విలువలను తుంగలోకి తొక్కరన్నారు. ప్రజలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులను సీఎం జగన్ కాలరాస్తున్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందన్నారు.



# సూపర్ స్టార్ కృష్ణ వ్యాక్స్ విగ్రహం

కొత్తపేట నవంబర్ 26 (ప్రభాత వార్త) : సజీవ విగ్రహాల సృష్టికర్త ప్రముఖ శిల్పి వడియార్ చేతిలో దివంగత తెలుగు చలనచిత్ర దిగ్గజం సూపర్ స్టార్ కృష్ణ వ్యాక్స్ విగ్రహాలు రూపుదిద్దుకున్నాయి. ఈ సందర్భంగా శిల్పి వడియార్ మాట్లాడుతూ చలనచిత్ర నటుడు సూపర్ స్టార్ కృష్ణ మృతి చెందడం చిత్ర సీమకు తీరని లోటు అని .ఈ నెల 27వ తేదీన ఆదివారం నాడు హైదరాబాదులో దశ దిన కర్మకు సూపర్ స్టార్ కృష్ణ వ్యాక్స్ విగ్రహాలను తయారు చేయాలని కుటుంబ సభ్యుల కోరిక పై ఈ విగ్రహాలను తయారు చేయడం జరిగిందని. సూపర్ స్టార్ కృష్ణ 27 సంవత్సరాలు వయసులో ఏ విధంగా ఉన్నారో అదే విధంగా ఈ విగ్రహాలు తయారు



చేయడం జరిగిందని. దశదిన కర్మకు ఈ విగ్రహాలను తరలించడం జరిగిందని వడియార్ తెలిపారు

# మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం -సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ సిటీ, నవంబర్ 26,(ప్రభాతవార్త) : ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్లలో ప్రజల అవసరాలు కనుగుణంగా అన్ని డివిజన్లలో మౌలిక వసతులు కల్పించామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక 28వ డివిజన్ నల్లావారి వీధి,బొంగరాల వారి వీధి ప్రాంతాల్లో రూ 20 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన రహదారులు,డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ద్వారంపూడి శంకుస్థాపన చేశారు. కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి విలేకరులతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఇటీవల 28వ డివిజన్ సందర్శించినప్పుడు స్థానికులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించే క్రమంలో సచివాలయాల పరిధిలో ప్రభుత్వం కేటాయించిన నిధులతో రహదారులు,డ్రైనేజీలు నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. గడపగడపకు మన



ప్రభుత్వంలో భాగంగా ఇప్పటివరకు తిరిగిన అన్ని డివిజన్లలో చాలా వరకు సమస్యలు పరిష్కరించామన్నారు. త్వరలోనే ఆ డివిజన్లలో మరోసారి పర్యటించి ఇచ్చిన హామీలు పరిష్కరించిన విషయాన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు. 28వ డివిజన్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ ప్రతిపాదన కూడా ఉందని, త్వరలో దీనిపై కూడా నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పినిశెట్టి సతీష్, కాంట్రాక్టర్ ఎన్వికె వర్మ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు వరంగా "ఎల్టీవి మల్టీ ట్రేడ్"

కాకినాడ క్రైం, నవంబర్26, ప్రభాతవార్త : కాకినాడకు చెందిన ఇద్దరు యువకులు ఎంతోమంది నిరుద్యోగులకు ఆశా కిరణాలుగా మారారు. కరోనా సమయంలో ఉద్యోగాలు కోల్పోయిన ఎంతో మందికి ధైర్యం చెప్పి వారి ఆర్థిక పరిపుష్టి కోసం కృషి చేస్తున్నారు. తమ సంస్థతో కలిసి వ్యాపారం చేసేవారికి ఆర్థిక స్వాతంత్ర్యం కోసం తపిస్తున్నారు. కాకినాడకి చెందిన ఇద్దరు స్నేహితులు నాగుల కళ్యాణ్, చిల్లా సంతోష్ ఎల్టీవి మల్టీ ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను స్థాపించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభం అయింది. గడిచిన ఆరు నెలల్లోనే ఒడి దుడుకులను ఎదుర్కొంటూ నిరుద్యోగులకు వరంగా మారింది. డైరెక్ట్ సెల్లింగ్ మార్కెటింగ్ ద్వారా డిస్ట్రిబ్యూటర్ లుగా అవకాశాలు కల్పిస్తూ యువతీ యువకుల ఆర్థిక పురోగతికి సహకారం చేస్తుంది. డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గార్మెంట్స్, యాక్సేసెరిస్ అమ్మకాలు సాగించి వారి ఆర్థిక పురోగతికి బాసటగా నిలుస్తుంది.

**డైరెక్ట్ సెల్లింగ్ అంటే ?**

కంపెనీ తయారు చేసిన ప్రొడక్ట్ ను మధ్యవర్తులు అంటే, హోల్ సెల్, రిటైల్ ద్వారా కాకుండా నేరుగా కస్టమర్ కు ఆ ఉత్పత్తిని అమ్మడం. దీంతో పాటు ఆ ప్రొడక్ట్ కొనుగోలు చేసిన వినియోగదారుడు కూడా డబ్బులు సంపాదించుకునే అవకాశం ఉంది. తాను కొనుగోలు చేసిన అలాంటి ప్రొడక్ట్ ను రిఫరల్ ఇవ్వడం ద్వారా ఆదాయం పొందవచ్చు. ఉదాహరణకు ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్ లను చెప్పవచ్చు. తాము వాడుతున్న ఆ యాప్ ను తమ మిత్రులు, కుటుంబ సభ్యులు, తెలిసిన వారికి రిఫర్ చేస్తే కొద్ది మొత్తంలో అంటే రూ.100 నుండి రూ.1000 వరకూ



సంపాదించుకోవచ్చు. అయితే ఈ అవకాశం ఆయా యాప్ ఇన్స్టాల్ చేసుకోవడం వరకూ మాత్రమే డిజిటల్ నగదును అందిస్తుంది.

**ఒక్క అడుగు ముందుకు వేసిన ఎల్టీవీ:**

డైరెక్ట్ సెల్లింగ్ మార్కెటింగ్ లో నూతన ఒరవడి తీసుకొచ్చేందుకు ఎల్టివి మల్టీ ట్రేడ్ సంస్థ ముందుకు వచ్చింది. సంస్థకు తాము పరిచయం చేసిన వారు దుస్తుల రూపంలో తీసుకున్న ప్రొడక్ట్ లో వచ్చిన కమిషన్ టర్నోవర్ లాభాలు అందరికీ పంచడం విశేషం. కేవలం మధ్యవర్తిగా ఉండి, తమ డిస్ట్రిబ్యూటర్ లకు మార్కెట్లో బిజినెస్ ప్రోత్సహించేందుకు ఖరీదైన బహుమతులు కూడా అందించడం విశేషం. పార్ట్ టైంతో పాటు ఫుల్ టైం గా కూడా డిస్ట్రిబ్యూటర్ గా చేసేందుకు ఎల్టివి సంస్థ అవకాశం కల్పిస్తుంది. ఇంటర్, డిగ్రీ,ఇంజనీరింగ్,చదివే విద్యార్థులతో పాటు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు కూడా పార్ట్ టైం చేసుకుంటూ తల్లిదండ్రులకు భారం కాకుండా ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

**ఆర్థిక అక్షరాస్యత కల్పించడమే లక్ష్యం:**

అందరికీ ఆర్థిక అక్షరాస్యత కల్పించడమే ధ్యేయంగా తమ సంస్థ ప్రారంభించామని ఎల్టీవి సంస్థ వ్యవస్థాపకులు కళ్యాణ్, సంతోష్ తెలిపారు. నిరుద్యోగ యువత, చెడు మార్గం పట్టకుండా కుటుంబానికి ఆర్థిక చేదోడుగా ఉండే విధంగా ఉండేందుకు కృషి చేస్తామన్నారు.

# భారత రాజ్యాంగమే దేశాభివృద్ధికి మూలాధారం

పి గన్నవరం నవంబర్ 26( ప్రభాతవార్త)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే దేశాభివృద్ధికి మూలాధారమని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరం మూడు రోడ్ల కూడలిలో నిర్వహించిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలలో పాల్గొని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది.




ప్రత్తిపాడు నవంబర్ 26 ప్రభాతవార్త: ప్రజాస్వామ్యానికి అద్దం పట్టే భారత రాజ్యాంగాన్ని గౌరవించి పరిరక్షించాల్సిన బాధ్యత అందరిదీ అని ప్రత్తిపాడు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, జూనియర్ సివిల్ జడ్జి కాటం భాను అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ హాలులో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని విధంగా భారతదేశ ప్రజల జీవన విధానం, మనుగడ, బడుగు బలహీనవర్గాల పట్ల అంటరానితనం నిర్మూలన, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించడంతోపాటు రాజ్యాంగం పొందుపరిచిన హక్కులు అదేవిధంగా బాధ్యతలు ఆయా వర్గాల ప్రజలకు రాజ్యాంగం యొక్క అంతిమ లక్ష్యాలను సాధించడంతోపాటు ఫలితాలను అందించేందుకు సమాజంలో మేధావి వర్గంగా గుర్తించబడుతున్న న్యాయ వ్యవస్థ న్యాయవాదులు, విద్యావేత్తలు తదితర వర్గాల ప్రజలు సమష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులతో రాజ్యాంగ పీఠికను చదివించి ప్రమాణం చేయించారు. అదేవిధంగా జూనియర్ న్యాయవాదులకు సుమారు రెండు గంటల పాటు భారత రాజ్యాంగం, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, సివిల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ తదితర అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయనకు బార్ అసోసియేషన్ తరపున ప్రెసిడెంట్ బుగతా శివ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుగతా శివ, కార్యదర్శి రాజాల చిట్టిబాబు,కోశాధికారి రమణ వెంకటరావు, న్యాయవాదులు ఆకాశపు మల్లేశ్వరరావు, అవసరాల దేవి, మధుబాబు, ఎం.గంగాధర్, ఆకుల హరిబాబు, పి నాగేంద్ర, జోగేష్, సృజన, రాజేష్, అశోక్, లింగంపల్లి శివకుమార్, మంజుషా, దాడి రవి, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు
సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S. 106/2021; I.A. 356/2022
Between:
గొల్లపల్లి లక్ష్మణబాబు ...పిటీషనరు
మరియు
కర్రి పద్మరాజు & అదర్స్ ...రెస్పాండెంట్లు
To,
R1 : అనిశెట్టి నాగేశ్వరరావు, S/o. చంటియ్యారు, డో.నెం. 2-79, పడాలవారి వీధి, పెనుగుదురు, కరప మండలం.
R4 : కుక్క పద్మజ, W/o. రాజేష్, డో.నెం. 2-79, పడాలవారి వీధి, పెనుగుదురు, కరప మండలం.
R5 : అనిశెట్టి పరమేశ్వరరావు, S/o. నాగేశ్వరరావు, డో.నెం. 2-79, పడాలవారి వీధి, పెనుగుదురు, కరప మండలం.
పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అనిశెట్టి సత్యవేణి గారు చనిపోయినందున మిమ్ములను వారసులుగా చేర్పించమని కోరుచూ దాఖలు చేసిన పిటీషనులో మీ హాజరు నిమిత్తం ది. 15-12-2022 తేదీకి వాయిదా అయి ఉన్నది. మీకు అభ్యంతరం ఉన్న ఎడల ఆ రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టులో హాజరయ్యి తెలియపర్చుకోవచ్చును. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
పేపకాయల రామకృష్ణ
మల్లిపూడి సత్యనారాయణ, మూగావు చైతన్య కుమార్
అడ్వకేట్స్, మెహార్ భవన్, రామారావుపేట, కాకినాడ.
కాకినాడ, ది.26-11-2022 సెల్: 9440178750

# సత్యదేవుడు నిత్యాన్నదాన పథకానికి రూ 20,2,232/-విరాళం.

అన్నవరం నవంబర్26 (ప్రభాతవార్త):ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి శనివారం ఉదయం అన్నవరం గ్రామానికి చెందిన కర్రిసూరిబాబు,కర్రి విశ్వనాధం రూ 20,2,232/-రూపాయలు దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్ చేతులమీదుగా చెక్కును అందజేసారు. వీరు తల్లిదండ్రులు అయిన వ్రత పురోహితులు మాజీ అధ్యక్షుడు కర్రి వెంకట్రావు, సూర్య కాంతం పేర్లు మీద అన్నదానము నిర్వహించవలసినదిగా అధికారుల ను కోరారు. ఈఓ



మూర్తి,పిఆర్ఓ కొండలరావు అభినందించి,ప్రసాదం అందజేసారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

